# ముక్తి

- బలభద్ర పాత్రుని రమణి

**"చాలా ఎటాచ్‌మెంట్ అనుకుంటాను.''**

**''ఎందుకంత ఎటాచ్‌మెంట్ అన్నదే నా ప్రశ్న? వాళ్ళకు పెళ్ళిళ్ళయి వాళ్ళ కుటుంబాలు వాళ్ళకున్నాయి కదా! మావగారూ, అత్తగారూ ఇంకా గట్టిగానే ఆరోగ్యంగా ఉన్నారు కదా! లల్లీకి మైగ్రేన్‌ట.. చిన్న బావకి సుగర్‌టా అని ఈయన బాధపడిపోవటం ఎందుకూ?'' ఆమె చిరాకు చూస్తే తప్పకుండా అదో సమస్యగానే పరిణమించింది అనిపించింది.**

ఆ రాత్రి శశాంక్ ఫోన్ చేశాడు.

''మీకు నేను గుర్తు రావడం విచిత్రంగా వుందే! మీ వాళ్ళు వున్నారుగా. ఇంకా నేనెందుకూ?'' అని పుల్లవిరుపుగా మాట్లాడింది వైదేహి.

వినడం సభ్యత కాదని నేను అక్కడి నుండి వెళ్ళిపోయాను.

నాతో వైదేహి రాత్రి చాలాసేపు మాట్లాడ్తూనే ఉంది. ''శశాంక్ రేపు ఇక్కడికి వచ్చి నన్ను తీసుకెళ్తానన్నాడు'' అంది.

నాకు శశాంక్ పట్ల విపరీతమైన జాలి కలిగింది. నెలకి ఇరవై వేలు సంపాదించుకుంటూ, ఎటువంటి చెడుగుణాలూ లేని అతనికి, తన వాళ్ళ గురించి ఆలోచించడానికి, వాళ్ళ సమస్యల్లో పాలుపంచుకోవడానికీ కనీసమైన స్వేచ్ఛ లేదు! అతనికి తన తల్లిదండ్రులన్నా, అక్క చెల్లెళ్ళన్నా విపరీతమైన అభిమానం. ఆ అభిమానాన్ని చూపిస్తూ, కాపాడుకుంటూ తనకి ఇష్టమైన రీతిలో కనుక అతను జీవిస్తే భార్య వదిలేస్తానని బెదిరిస్తుంది! అతను తన జీవితాన్ని తనకి ఇష్టం వచ్చిన పంథాలో బ్రతకలేకపోవడానికి కారణం పెళ్ళి! పెళ్ళి అనేది వేడుకగా మొదలై ఎన్నెన్ని వేదనలు మిగులుస్తుందో కదా! ఆడపిల్ల పెళ్ళి వల్ల స్వేచ్ఛ కోల్పోతుందనుకున్నాను. మగవాడి పరిస్థితీ అంతే అన్నమాట! అనిపించిందే తడవుగా అమ్మకి ఫోన్ చేసి 'నేను పెళ్ళి చేసుకుని వుంటే మీ అందరికీ అడిగినప్పుడల్లా సహాయాలు చెయ్యడం అయ్యేదా? అందుకు నాకు కృతజ్ఞతలు చూపించండి!' అని చెప్పాలనిపించింది.

మరునాడు శశాంక్ వచ్చాడు. అతని మాట తీరూ, మన్ననా చూస్తుంటే ఇతను ఇప్పుడే పరిచయం అయిన నాకే ఇంత కన్‌సర్న్ చూపిస్తున్నాడే... ఇంక తోడబుట్టి, తనతో అనేక సంవత్సరాలు కలిసి పెరిగిన అక్కా చెల్లెళ్ళ మీద ఎంత చూపిస్తాడో అనిపించింది.

సాయంత్రం పిక్చర్ ప్రోగ్రాం వేసుకున్నాం. సడెన్గా వైదేహికి తలనెప్పి వచ్చింది. ''నా వల్ల టికెట్స్ వేస్ట్ అవడం ఎందుకూ? మీరిద్దరూ వెళ్ళండి'' అంది వైదేహి.

అతను ఒప్పుకోలేదు. ఆమెకు తలపడ్తూ ఆ తలనెప్పి తనకే వచ్చినంత బాధపడ్తూ ఆమె పక్కనే కూర్చున్నాడు.

ఆరుబయట వెన్నెల పుచ్చపువ్వులా విరగకాస్తోంది. వరండాలో హేంగింగ్ ఛైర్‌లో కూర్చుని వసుంధరనీ, వైదేహినీ పోల్చి చూశాను. పీకలోతు సమస్యల్లో వున్నా వసుంధర వాటి నుండి పారిపోవాలని కానీ, తప్పించుకోవాలని కానీ అనుకోవడం లేదు. వాటితో పోరాడడంలోనే సంతోషం వెదుక్కుంటోంది.

అదే వైదేహి... లేని సమస్యని సృష్టించుకుని మనసు పాడు చేసుకుంటోంది. బాధ్యతా రహితమైన జీవితాన్ని కోరుకుంటూ దానికి స్వేచ్ఛ అని పేరు పెట్టుకుంటోంది. ఈ పెళ్ళి అనే సామాజిక కట్టుబాటుని ఒక ఆయుధంగా చేసుకుని స్త్రీ పురుషుడ్ని కానీ, పురుషుడు స్త్రీని కానీ ఎందుకు వాళ్ళ ఆనందాల్ని నియంత్రించి తమ గుప్పెటలో పెట్టుకోవాలని చూస్తారో నాకు అర్థం కావడం లేదు!

ఒక కుర్రాడు... తనకిష్టమైనవి తింటాడు, ఇష్టమైన వాళ్ళతో మాట్లాడ్తాడు. ఇష్టమైన పుస్తకాలు చదువుతాడు. ఇష్టమైన సినిమాలు చూస్తాడు. హాయిగా బ్రతుకుతాడు. అలాగే ఒక అమ్మాయి కూడా ఇరవై ఏళ్ళు తనకిష్టమైన పద్ధతిలో తయారయి, ఇష్టమైన రకంగా ప్రవర్తిస్తుంది. ఆ ఇద్దరికీ పెళ్ళి అవుతుంది. ఇద్దరూ ఒకరి ఇష్టాలు ఒకరు గౌరవించుకుంటూ ఎవరికిష్టమైన రీతిలో వాళ్ళు బతకకుండా ఎదుటి వాళ్ళని తమ ఇష్టాలకి అనుగుణంగా మార్చుకోవాలనే పోరాటం మొదలుపెడ్తారు. ఆ పోరాటానికి ఆయుధాలుగా, అలకా, కోపం, తిట్లూ, ఏడుపూ, ఎడబాటూ ప్రయోగిస్తుంటారు! పోరాడి... పోరాడి అలిసిపోయి ఎవరో ఒకరు లొంగిపోతారు. అవతలి వాళ్ళు అది తమ విజయంగా పొరపడ్తారు. కానీ దాంపత్యంలో పరాజయానికి అది నాంది. భాగస్వామికి చెప్పి చెయ్యాల్సినవీ, పంచుకోవాల్సినవీ ఒక రహస్యపుటరలోకి చేరుతుంటాయి. ఆ అర తెరవగలిగే మనిషి వారికి తారసపడితే... అది సునాయాసంగా వీరు ఆ వ్యక్తికి చేరువై పోతారు.

నాకనిపిస్తుందీ... పదహారు నుండి ఇరవై ఐదు ఏళ్ళ లోపు ప్రేమలు ఆకర్షణ వల్ల కలిగేవి! ఇరవై ఐదు నుండి నలభై వరకూ కలిగేవి వ్యామోహాలు... కామంతో కూడుకున్నవి! నలభై ఏళ్ళ తర్వాత కలి

## జరిగిన కథ

ఉద్యోగంలోను, వయసులోను రిటైర్‌మెంట్ స్టేజీకి సమీపిస్తున్న వసుంధరకు బాధ్యతలు ఎక్కువే. ఎవరైనా వచ్చి కళ్ళనీళ్ళు పెట్టుకుంటే వాలు వెన్నపూసలా కరిగిపోతుంది. ఆమెను భర్త వదిలేసినా బాధ్యతతో నలుగురి పిల్లల్ని పెంచి పెళ్ళిళ్ళు చేస్తుంది. కానీ వారు ఎప్పుడూ ఏదో వంకతో ఆమె నుంచి అందినంత గుంజుకెళ్ళేవారే. వసుంధర గురించి ఆలోచిస్తుంటుంది ఆమె పనిచేసే ఆఫీసులోని తోటి లేడీ ఆఫీసర్.



గేవి సొలేస్ కోసం ... నన్ను ఎవరూ అర్థం చేసుకో లేదు ... నువ్వైనా అర్థం చేసుకో అనే సానుభూతిని ఆశించే డిపెండెన్సీ! మరి ఇంతకీ ప్రేమ నిజంగా కలిగేది ఏ వయసులో? అర్థం కాకే నేనూ వుండి పోయాను అనుకుంటా!

లోపల నుండి శశాంక్, వైదేహిల నవ్వులు విని పిస్తున్నాయి. నిన్న ఇదే సమయానికి తనకి జీవితం అంటేనే రోత పుడ్తోందని అతని మీద కారాలూ, మిరియాలూ నూరింది. ఈ వేళ అతను రాగానే... ఓసారి చెయ్యి వెయ్యగానే అన్నీ మర్చిపోయి కిలకిలా నవ్వుతోంది! ఎందులో దాగుందీ మాయ?

ఆ తరువాతి రోజే వైదేహి శశాంక్ తనని వదిలి వుండలే నంటున్నాడు అని చెప్పి అతనితో వెళ్ళి పోయింది.

ooo

ఆఫీసుకెళ్తే వసుంధర శలవు చీటీ కనిపించింది. మావగారికి వొంట్లో బాలేదుట.

అందరి గురించీ అనవసరంగా ఆలోచిస్తున్నా నేమో నాకెందుకో చాలా అలసటగా, నీరసంగా అని పిస్తోంది. ఇంటికెళ్ళిపోయి తాళం తీసుకుని వంట గదిలోకి వెళ్ళాను. కాఫీ డికాషన్ లేదు. నీలమ్మ ఊరికెళ్ళింది. పాల ప్యాకెట్ ఫ్రిజ్‌లో పెట్టడం మర్చి పోయాను. అవి కాస్తా విరిగిపోయాయి. ఇప్పుడు బైటికి వెళ్ళి ఎవరు తెస్తారని అలాగే పడుకున్నాను.



## నటనలోనే కాదు పాటలోనూ...

**సుస్మితాసేన్ తాజా స్టేటస్ ఎమిటో తెలుసా? (మిస్ యూనివర్స్ టైటిలు పాతదై పోయింది లెండి!) ఏమిటీ? బట్టల కొట్టు పెట్టడమా? అదీ కాదు. ఈ మధ్య తన దగ్గరున్న జాజ్ మిళిత సింథసైజర్పై పాటల్ని పలికిస్తూందిట. కొత్త కొత్త ట్యూన్లు కట్టేస్తుందిట. సిన్మాల్లో అట్నుంచి నరుక్కొద్దామని ట్రై చేస్తోందా ఈ బెంగాలీ పిల్ల? ఏమోలెండి! ప్రస్తుతానికి ఆమె సంగీతం ఇంటి వరకే పరిమితమయి వుంది (హమ్మయ్య?)**

నిద్రపట్టేసింది.

నిద్ర లేచేసరికే సాయంత్రం అయినట్టుంది. అంతా చీకటిగా వుంది. లేవబోతుంటే ఒళ్ళంతా నెప్పిగా, కళ్ళు మంటలుగా అనిపించాయి. లేచి లైట్ వెయ్యడానికి కూడా కష్టంగా అనిపించింది. అమ్మ గుర్తుకొచ్చింది. బహుశా ఇన్నాళ్ళూ నీలమ్మ శలవు పెట్టకపోవడం వల్ల అమ్మ గుర్తుకు రాలేదనుకుంటా! ఎవరైనా వచ్చి కాసిని మంచినీళ్ళు ఇస్తే బావుండ్ను అనిపించింది. కళ్ళు మూసుకుంటే కలగా పులగంగా ఆలోచనలు.. వైదేహీ శశాంక్‌లు గుర్తుకొస్తున్నారు. శశాంక్ ఆమెకి తల నెప్పొస్తేనే ఎంతలా తల్లడిల్లిపోయాడూ... ఎన్ని సపర్యలు చేశాడూ... అనుకోగానే నా మీద నాకే చిరాకేసింది. ఏవిటి ఇవాళ నా మనసింత బేలగా తయ్యారయిందీ? శరీరానికి చిన్నపాటి అనారోగ్యం వస్తేనే బెంబేలుపడి ఇన్నాళ్ళూ నమ్మిన సిద్ధాంతాల్ని వదిలేసుకోవాలా? స్వేచ్ఛ అనేది నూటికి తొంభై మందికి గగన కుసుమం. అలాంటిది నాకు పుష్కలంగా వుంది. ఇటువంటి చిన్న చిన్న ప్రలోభాలకు లొంగకూడదు అనుకున్నాను.

ఎవరో పిలుస్తున్నట్లూ... తలుపు కొడ్తున్నట్లూ శబ్దం. కళ్ళు తెరిచి చూస్తే గాడాంధకారం. బలవంతాన లేచి గోడని తడిమి లైటు వేశాను.

తలుపు కొడ్తున్న ధ్వనీ... ఆ వెంటనే బజర్ చప్పుడూ వినిపించాయి. అతి కష్టం మీద వెళ్ళి తలుపు తీస్తే రెయిన్ కోట్‌లో ఒక వ్యక్తి నిలబడి ఉన్నాడు. ఎక్కడో చూసినట్టు వుంది గానీ గుర్తు రావడం లేదు. పొడవుగా బలిష్టంగా కాస్త రఫ్‌గా కనిపించాడు.

''నేను... ఎదురింట్లో మేడ మీద అద్దెకుంటాను. నా పేరు రాబర్ట్'' అన్నాడు.

వాలిపోతున్న కళ్ళని ప్రయత్నం మీద తెరుస్తూ ... అయితే?'' అన్నాను.

అతను వెంటనే ''ఇంటి వాళ్ళ గ్యాస్ సిలిండర్ లీక్ అవుతోంది. ఒక ఫోన్ చేసుకోవాలి!'' అంటూ నన్ను తప్పించుకుని లోపలికి వచ్చాడు. ఆ చొరవకి నాకు చిరాకేసింది.

''ఫోన్ ఎక్కడా?'' అడిగాడు.

నేనింకా నా అంగీకారం తెలపనే లేదు. కాస్త కోపంగా ఏదో అనే లోగానే, తన ఉనికిని తనే చాటుతూ ఫోన్ గణగణా మ్రోగింది.

నేను వెళ్ళి లిఫ్ట్ చేసి ''హలో...'' అన్నాను లో గొంతులో.

అమ్మ అటు నుండి కంగారుగా ''ఏమైందే? అంత నీరసంగా వుంది నీ గొంతూ?'' అంది.

''నీరసం ఏం లేదమ్మా. బాగానే ఉన్నాను. ఏవిటో చెప్పు!'' విసుగ్గా అడిగాను.

ఆవిడ మొదలెట్టింది, అన్నయ్య కూతురు పెద్ద మనిషైందిట. నేను ఉన్న పళాన బయల్దేరి రావాలిట. వచ్చేటప్పుడు ఏం తేవాలో ఆవిడ లిస్ట్ చెప్తోంది. నాకు వినడానికి కూడా ఓపిక లేదు.

''తర్వాత మాట్లాడ్తానమ్మా'' అని ఫోన్ పెట్టేశాను. ఇంకా నిలబడలేనట్లు అక్కడే కూర్చుండిపోయాను.

రాబర్ట్ దగ్గరకొచ్చి ''ఆర్ యూ ఆల్ రైట్!'' అని అడిగాడు.

''ఊ... ఊ...'' ఫోన్ వైపు చూపించాను. చేసుకుని త్వరగా వెళ్ళమన్నట్టుగా.

అతను ఎమర్జెన్సీ సర్వీస్‌కి ఫోన్ చేశాడు.

నేను గోడకి ఆనుకుని కళ్ళు మూసుకున్నాను.

నా మీద ఎవరో చెయ్యి వేసిన స్పర్శకి అదాటుగా కళ్ళు తెరిచాను.

రాబర్ట్ తన మోకాళ్ళ మీద కూర్చుని నాకు అతి చేరువగా వున్నాడు.

నాకు జీవితంలో మొదటిసారిగా భయం వేసింది. శారీరకంగా బలహీనంగా వున్నానేమో నేను స్త్రీననీ, ఒంటరిగా వున్నాననీ, అతను ఈ సమయంలో నన్ను బలాత్కరించవచ్చనీ అనిపించింది.

అతని చెయ్యి భుజం మీద నుండి నా మెడ క్రిందకి వచ్చింది.

''ఏయ్? వాట్ ఈజ్ దిస్...'' అరిచాననుకున్నాను. కానీ నా గొంతు నాకే కీచుగా వచ్చింది.

కరెంట్ పోయింది.

బయట వానా... కరెంట్ పోవడం... అంతా సింబాలిక్‌గా జరగబోయే సన్నివేశాన్ని సూచిస్తున్నట్లుగా అనిపించాయి.

రాబర్ట్ తన పాకెట్‌లోంచి అగ్గిపెట్టె తీసి పుల్ల గీశాడు. ఆ వెలుగులో నా మొహంలో భయం కొట్టొచ్చినట్టు కనపడిపోయుంటుంది.

''క్యాండిల్ వుందా? ఎమర్జెన్సీ లైటైనా?'' అన్నాడు:

''క్యాండిల్... టేబుల్ మీద...'' అన్నాను.

అతను వెతికి వెలిగించాడు. ఆ తర్వాత నాతో ''మీకు చాలా జ్వరంగా వుంది. క్రోసిన్ కానీ ఇంకేదైనా పారాసిటమాల్ కానీ ఇంట్లో ఉన్నాయా?'' అని అడిగాడు.

''లేవు'' అన్నాను.

అతను నేను లేవబోతుంటే వచ్చి ఆసరా ఇస్తున్నట్టుగా భుజం చుట్టూ చెయ్యి వేశాడు. నేను దూరం జరగబోయాను.

''డ్యాక్టర్ ముట్టుకోకూడదంటే రోగం తగ్గదు'' అన్నాడు.

ఆ మాటకి నేనెంతో రిలీఫ్‌గా ఫీలయి ''మీరు డ్యాక్టరా?'' అన్నాను.

''ఔను! ఇప్పుడే ఇంటికెళ్ళి నా కిట్ పట్టుకొస్తాను... అప్పుడైనా మీకు నమ్మకం కలుగుతుందేమో.. తలుపు తీసే వుంచండి'' అని వెళ్ళిపోయాడు.

చిత్రంగా అతను వెళ్ళిపోగానే నా ఒంటరితనం ఎక్కువైనట్టు అనిపించింది. క్యాండిల్ వెలుగులో జుట్టు విరబోసుకుని సోఫాలో కూర్చున్న నా నీడ

పొడుగ్గా పడి భయపెట్టసాగింది. అతను నన్ను ముట్టుకుంటే పడిన భయానికీ ఈ భయానికీ తేడా వుంది!

వాన చప్పుడు విచిత్రంగా వినిపిస్తోంది. గేటు తెరిచిన శబ్దం అయింది.

నాలో నాకే తెలీని సన్నని సంతోష వీచిక! నా మనసు ఇంకో మనిషి తోడు ఇంతగా కోరుకుంటోందని మొదటిగా తెలిసిన ఆశ్చర్యకరమైన క్షణం!

రాబర్ట్ లోపలికి వచ్చి, రెయిన్ కోటు విప్పి కార్పెట్‌కి దూరంగా పెట్టాడు. ఆ తర్వాత కిట్‌లో నుండి డిస్పోజబుల్ సిరెంజ్ తీసి మందు ఎక్కిస్తూ ''గ్యాస్ సిలిండర్ మార్చేశారు. మీరు ఫోన్ చేసుకోనిచ్చినందుకు థాంక్స్!'' అన్నాడు.

''నాకు... నాకు... ఇంజెక్షనా?'' కూడబలుక్కుంటూ అన్నాను.

పైకి గాంభీర్యంగా, నిర్లక్ష్యంగా కనిపిస్తూ కెనటిక్ హోండా మీద తిరిగే నాకు చాలా భయాలున్నాయి, ముఖ్యంగా గోడ మీద బల్లన్నా... ఇంజెక్షనన్నా... పిల్లల్ని చాటలో పడుకోబెట్టి, రక్తం వచ్చేటట్టు గుండెల మీద కొట్టుకుంటూ అడుక్కునే వాళ్ళన్నా చాలా చాలా భయం. వీలైనంతగా ఎవాయిడ్ చేస్తాను.

అతను నా మాటని పట్టించుకున్నట్టుగా కనిపించలేదు. ''ఇంత జ్వరం పెట్టుకుని ఇందాకా ఫోన్లో మీ అమ్మగారితో బాగానే వున్నానని చెప్పారే?'' అడిగాడు.

''అంత దూరాన వున్న వాళ్ళకి ఈ విషయం చెప్పి కంగారు పెట్టడం ఎందుకులెండి'' అన్నాను.

''నేనైతే మా మమ్మీ దగ్గర ఇప్పటికీ పసివాడిలా గారాలు పోతాను. ఆవిడ నా పక్కన కూర్చుని కంగారుపడిపోతూ ఉంటే ఎంజాయ్ చేస్తాను!'' అన్నాడు.

అతను నా బ్లౌజ్ స్లీవ్ పైకి తోసి బిగించి పట్టుకున్న చోటు నెప్పిగా అనిపించింది. చాలా గట్టిగా ఒత్తి పట్టుకున్నాడు. నాకు అది తొలి పురుష స్పర్శ కాదు. చాలా సార్లు డాక్టర్లూ.. బస్‌లో కండక్టర్లూ టచ్ చేస్తూనే ఉంటారు. కానీ ఇప్పుడెందుకో 'జిల్' మంది!

''నాకు భయం. నెమ్మదిగా ఇవ్వండి'' అన్నాను.

''ఏవిటిచ్చేది... ఎప్పుడో అయిపోయింది'' అని వదిలేశాడు.

నా ఆలోచనల్లో నేను వుండి అతను ఇంజెక్షన్ ఇచ్చిన విషయం కూడా పట్టించుకోలేదన్న మాట!

ఛ! నాకెందుకో నా మీద నాకే విసుగేసింది.

## కేవలం నటనే - అక్షయ్

***అక్షయ్ కుమార్ ఏం చెప్పాలనుకుంటున్నాడో జనానికి? - అంటూ అంతా విస్తుపోతున్నారు. కారణం? ఆయనగారు తన మాజీలతో (రవీనా టాండన్, పూజాభత్రా) ఫారిన్‌లో స్టేజీ షోలు ఇవ్వబోతున్నాడు. మా ప్రొఫెషన్‌లో డ్యూటీ అంతే అని అక్షయ్ బుకాయించినా, మరీ ఇద్దరు మాజీ ప్రేమికురాళ్ళతో కలిసి ఇలా స్టేజీపై నటించేయగల్గడం ఏం బావుందీ? అని అక్షయ్ నడిగితే? ఏమంటాడు? (ఆ ఏమంటాడులెండి! నేను శత్రువుతో కలిసి నిద్రించగలను అంటాడేమో బహుశా! వింటున్నావా రవీనా? నీవేమంటావూ?)***

''ఈ టాబ్లెట్స్ మూడు పూటలా వేసుకోండి. ఇంతకీ ఏమైనా తాగారా?'' సీరియస్‌గా అడిగాడు.

నేను తల అడ్డంగా ఊపబోయి, కనిపించదేమో నని ''లేదు'' అన్నాను.

''ఎంప్టీ స్టమక్‌తో వేసుకోకూడదు'' అన్నాడు.

ఇంతలో కరెంట్ వచ్చింది.

లైట్ రాగానే అతను నా వైపు అదోలా చూసి తల తిప్పుకున్నాడు.

అప్పుడు గమనించాను. నా పైట పూర్తిగా నా ఒళ్ళో పడిపోయింది. గభాల్న సర్దుకున్నాను. ఈ గంటలో నాకు ఇష్టం లేనివీ, కలలోనైనా ఊహించనవీ చాలా చేశాను. నేను ఓ పురుషుడి ముందు నా స్త్రీత్వాన్ని గుర్తించడం అన్నింటికన్నా చిరాకైనది!

''కిచెన్ ఏదీ? హార్లిక్స్ లాంటివి ఏమైనా ఉన్నాయా?'' అడిగాడు.

''అక్కర్లేదు'' అన్నాను.

''కావాలి. ఉన్నాయా?'' అడిగాడు.

నేను తల నిలువుగా ఊపాను.


కేండిల్ ఇంకా వెలుగుతూనే ఉంది. దానికి చీకట్లోనే విలువ! అతను నా వంటింట్లో ఉండడం నేనూ ఇలా బయట కూర్చుని అతిథిలా వెయిట్ చెయ్యడం వింతగా వుంది!

అతను కప్పులో హార్లిక్స్ కలిపి తీసుకొచ్చి 'షుగర్ కనపడలేదు. అందుకే కొంచెం ఎక్కువ పొడి వేశాను. తాగెయ్యండి బాగానే ఉంటుంది' అన్నాడు.

నేను గటగటా త్రాగేశాను. హాయిగా అనిపించింది.

'ఇప్పుడు వేసుకోండి' టాబ్లెట్లు అందించాడు.

''ఇలా ఒంటరిగా వుండటానికి చాలా సాహసం కావాలి!'' అన్నాడు.



నేను ఠక్కున తలెత్తి చూశాను. ఒక స్త్రీ ఒంటరిగా బ్రతకగలగడం ఇతనికి కూడా వింతగా వుందా? అతను నా కళ్ళల్లో ఫీలింగ్స్‌ని అర్థం చేసుకున్నట్టుగా నవ్వి ''ఒంటరితనానికి స్త్రీ పురుష భేదాలు లేవు! నాకు చాలా ఇష్టంలేని విషయాల్లో ఒంటరితనం మొదటిది! మా అమ్మ మా బ్రదర్ దగ్గరకి ఢిల్లీ వెళ్ళింది. వెళ్ళిన వారంలో వచ్చెయ్యమని నాలుగు ఫోన్లు చేశాను'' అన్నాడు.

నా ఈగో చల్లబడింది. ''మీరు ఈ కాలనీలోకి కొత్తగా వచ్చారా?'' అన్నాను.

''జస్ట్ వన్ మంత్ అయింది. కర్నూల్ నుండి వచ్చాం. ఫోన్ రావడానికి ఇంకా పది రోజులు పడ్తుందన్నారు. అందుకే మీకు ట్రబుల్ ఇచ్చాను. ఇల్లుగలావిడ కంగారుపడ్తూ వచ్చి నన్ను నిద్ర లేపింది. లేకపోతే ఒక ప్రెషియస్ పేషెంట్‌ని మిస్ అయ్యే వాడిని!'' అని చిన్నగా నవ్వాడు.

నేనూ నవ్వి ''నా పేరు సంధ్య'' అన్నాను.

''థాంక్యూ... ఇందాకటి నుంచీ అడిగితే బావుండదేమోనని అవస్తపడుతున్నాను'' అన్నాడు.

నేను నా ఉద్యోగ వివరాలు చెప్పాను.



## ఎవరెవరెంతెంత?

**బా**లీవుడ్ సిన్మాల్లో ఏఏ కాంబినేషన్ ఎంతెంత వసూలు చేస్తోందో చూడండి. అమిర్‌ఖాన్, రాణీ ముఖర్జీలు జంటగా నటించిన 'గులామ్' దాదాపు రెండు కోట్లకి (ఒక్కో టెరిటరీకి) అమ్ముడైందిట. అదే అజయ్ దేవగన్, కాజోల్ నటించిన 'ప్యార్ హోనా హీతా' టెరిటరీకి 1.5 కోట్ల చొప్పున, గోవిందా, కరిష్మాల 'జోడీ' 1.75 కోట్ల చొప్పున, షారుక్, కాజోల్‌ల సిన్మా దాదాపు 3 కోట్ల చొప్పునా అమ్ముడైందిట. సల్మాన్ ఐశ్వర్యరాయ్, కరిష్మాలతో నటించిన చిత్రాలన్నీ 2.5 కోట్లు (టెరిటరీకి) చొప్పున అమ్ముడుపోయిందిట. (అది సరే! ఇంతకీ ఈ సినిమాలన్నీ ఏమాత్రం వసూలు చేసినాయంటారూ?)

అతను నేను అడక్కుండానే చాలా విషయాలు చెప్పాడు. అతనికి పెళ్ళైంది. కానీ ఇతనికి తన వాళ్ళతో, మాతృ దేశంతో వున్న ఎటాచ్‌మెంట్ వల్ల స్టేట్స్‌లో సెటిల్ అవ్వాలన్న భార్య నిర్ణయాన్ని ఆమోదించలేకపోయాడు. అతని భార్య లీసా కూడా డాక్టరే. ఇతనికోసం కెరీర్‌ని వదులుకోవడం ఇష్టంలేక డైవోర్స్ తీసుకుని వెళ్ళిపోయింది. విచిత్రమైన విషయం ఏమిటంటే వాళ్ళిద్దరూ ఇప్పటికీ మంచి ఫ్రెండ్స్‌గా వుండడం. ఆమె మళ్ళీ పెళ్ళి చేసుకుంది కూడా!

పిల్లలు మొదటిసారి సర్కస్‌కి వెళ్ళి అద్భుతంగా ఫీలయినట్లుగా ఫీలయ్యాను నేను అతని పట్ల.

రాబర్ట్ వాచ్ వంక చూసుకుంటూ ''ఇంక నేను వస్తానూ... ప్రొద్దుటే వచ్చి చూస్తాను!'' అన్నాడు.

ఓ గంట క్రితం అతను వచ్చినందుకు భయపడ్డాను. ఇప్పుడతను వెళ్ళిపోతానంటున్నందుకు బాధపడ్డాను. మనం చాలా గట్టిగా నమ్ముతూ వచ్చిన అభిప్రాయాలనూ, ఆదర్శాలనూ ఒక చిన్న సంఘటన ఛిన్నాభిన్నం చేసెయ్యగలదని నాకు తెలిసింది.

రాబర్ట్ వెళ్ళిపోతూ ఉంటే డోర్ వరకూ వెళ్ళి ''ప్రొద్దుట ఎన్ని గంటలకి వస్తారు?'' అన్నాను.

అతను కళ్ళు చికిలించి నవ్వి ''ప్రొద్దుటే!'' అని ''గుడ్‌నైట్'' అంటూ వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళిపోయాక చూశాను, అతని రెయిన్ కోట్ అక్కడే వుంది. నాది కాని వస్తువు నా ఇంట్లో ఓ రాత్రి ఉండడం అదే ప్రథమం.

○○○

తెల్లవారే సరికే నా జ్వరం తగ్గినట్టుగానే అనిపించింది. లేచి బ్రష్ చేసుకుని, పాల ప్యాకెట్ కోసం డోర్ తెరిచి బైటికెళ్ళాను.

వసుంధర ఒక చేత్తో ఓ చంటిపిల్ల చెయ్యి పట్టుకుని, ఇంకో చేత్తో తోటకూర కట్టలు పట్టుకుని మా ఇంటి ముందు నుండి వెళ్తున్నదల్లా ఆగి ''ఇప్పు డెలా ఉంది?'' అని అడిగింది.

నేను ఆశ్చర్యంగా ''ఏవిటి?'' అన్నాను. నాకు రాత్రి జ్వరం వచ్చిందని పేపర్లో కాని పడలేదు కదా అనుకుంటూ.

'మీకు జ్వరం వచ్చిందని ఇందాక డాక్టర్ గారు మా మావగార్ని చూడ్డానికి వచ్చినప్పుడు చెప్పారు. నీలమ్మ లేదుటగా ... వంట చేసుకోవద్దు. నేను భోజనం తీసుకొస్తాను'' అంది.

''నా కోసం శ్రమపడకండి. బ్రెడ్ తెప్పించుకుంటాను'' అన్నాను.

''ఒక మనిషికి భోజనం పెట్టడం శ్రమ కాదు. మా పెద్దమ్మాయీ, పిల్లలూ వచ్చారు. ఇది దాని కూతురే... నిన్న కుక్క కరిచిందిట. ఇంజెక్షన్‌లు చేయించడానికి తీసుకొచ్చింది'' అంది.

''మీ మావగారికెలా వుందీ?'' మర్యాదకి అడిగాను.

''రాత్రంతా ఆయాసంతో బాధపడ్డారు. పాపం అస్సలు నిద్రపోవడం లేదు'' అంది.

ఆయాసంతో ఆయన ఒక్కడే జాగరణ చెయ్యడం లేదని వసుంధర కళ్ళు చూస్తే తెలిసింది. అయినా ఆ మనిషిలో ఏమీ విసుగు కనిపించలేదు. మనవరాలిని ముద్దులాడ్తూ ''ఒట్టి అల్లరి పిల్లండీ. దీన్ని పట్టుకోవడం వాళ్ళమ్మ వల్ల కావడం లేదు'' అని మురిపెంగా చెప్పింది. ఆ నిమిషంలో వసుంధర మొహం ఎవరైనా చూస్తే 'ఈవిడకు ఏ చీకూ చింతా లేదు. గొప్ప నిశ్చింత మనిషి' అనుకోవడం తథ్యం.

వసుంధర వెళ్ళిపోయాక లోపలికి వచ్చి డోర్ పక్కనే ఉన్న రెయిన్ కోట్‌ని చూస్తే రాత్రి అతను చేసిన సాయం గుర్తుకొచ్చింది. అప్రయత్నంగా గడియారం కేసి చూశాను. ఏడున్నర అయింది. కాఫీ కలుపుతుండగా డోర్‌బెల్ మోగింది. ఒక్క ఉదుట్న వెళ్ళి తలుపు తీశాను.

రాబర్ట్ నవ్వుతూ ''గుడ్ మార్నింగ్'' అన్నాడు.

''గుడ్ మార్నింగ్... రండి'' అన్నాను.

అతను లోపలికి అడుగుపెట్టి నా చేతిని అందుకుని నాడి చూశాడు. డాక్టర్ అవడం పెద్ద ఎడ్వాంటేజ్ అయిపోయింది ఇతనికి అనుకున్నాను.

''నాలిక జాపండి'' అన్నాడు.

''ముందు కాఫీ తీసుకోండి. తరువాత డ్యూటీ!'' నవ్వుతూ అన్నాను.

''నో.. నో... ముందు చూపించండి'' పట్టుపట్టాడు.

పరీక్ష చేశాక ''టెంపరేచర్ కూడా పెద్దగా లేనట్టుంది'' అన్నాడు.

నేను వెళ్ళి కాఫీ తీసుకొచ్చాను.

''ఈరోజు ఆఫీసుకెళ్ళకండి. రెస్ట్ తీసుకోండి'' అన్నాడు.

''తగ్గిపోయిందిగా ... నాకు ఇంట్లో వుంటే బోర్!'' అన్నాను.

''అయినా తప్పదు. రెస్ట్ చాలా ముఖ్యం. మీ కొలీగ్ వసుంధర గారికి చెప్పాను మిమ్మల్ని చూసుకోమనీ!'' అన్నాడు.

''అనవసరంగా చెప్పారు. ఆవిడకి ఉన్నవి చాలవనా? ఎప్పుడూ ఏదో ఒకటి పాపం!'' అన్నాను.

''మీకో తమాషా అయిన విషయం చెప్పనా?'' అతను నవ్వుతూ అడిగాడు.

''ఏవిటదీ?''

''ఆవిడ తనవి సమస్యలనే అనుకోవడం లేదు. కానీ మీరు ఒంటరిగా వుండడాన్ని గురించి జాలిపడింది. మంచి అమ్మాయి పాపం... ఎందుకో అలా ఒంటరిగా మిగిలిపోయింది. ఆ తల్లిదండ్రులైనా ఎందుకు పట్టించుకోవడం లేదో! తన ఈడు పిల్లలందరూ అటూ ఇటూ పిల్లల్నీ, మొగుళ్ళనీ వేసుకుని తిరుగుతూ ఉంటే, ఆ అమ్మాయి ఒక్కతినీ చూస్తూ వుంటే నా గుండె కరిగిపోతుంది! అంది'' అని నవ్వాడు.

(సశేషం)